తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం | 16 డిసెంబర్ 2025
పేజీలు : 08
Follow :



# కోట మైసమ్మ సాక్షిగా..
# కోట్ల విలువైన కుంట మాయం



## నాట్కో, ఫోకర్న, కంపెనీపై హైకోర్టులో పిటిషన్

- పూర్తి వివరాలను సమర్పించాలన్న న్యాయస్థానం
- కబ్జాకు గురైన మాట వాస్తవమే.. : అధికార యంత్రాంగం
- కబ్జాకు గురైన కుంటను యధావిధిగా ఉంచాలని తీర్పు
- చోద్యంచూస్తున్న అధికార యంత్రాంగం

*కోట మైసమ్మ సాక్షిగా కోట్లు విలువ చేసే కుంట(చెరువు) మాయమైంది. కాదు కాదు బడా పారిశ్రామికవేత్తలు రాజకీయ నాయకుల అండదండలతో అధికారుల ప్రోద్బలంతో మాయం చేశారు. మైసమ్మ కళ్ళు తెరిచిందేమో.. ఎట్టకేళ్ళకు న్యాయంతో పాటు ధర్మం కూడా గెలిచినట్టయింది. హైకోర్టు తీర్పుతో ఇటు అధికారులకు అటు బడా పారిశ్రామికవేత్తల అంచనాలు కుదేలైపోయాయి.*

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :
రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం మేకగూడ గ్రామ శివారులోని 902, 892లో కోల్ బాయికుంట మొత్తం విస్తీర్ణం ఒక ఎకరా 16 గుంటలు. అక్షరాల దీని విలువ సుమారు 15 కోట్లపై మాటే. ఈ చెరువు కుంటను మొదట నాట్కో కంపెనీ యాజమాన్యం కబ్జాలోకి వెళ్ళి, ఆ తరువాత ఫోకర్న కంపెనీ యాజమాన్యానికి రిజిస్ట్రేషన్ చేశారు. ఈ కుంటలో నుండి నీరు బయటికి వెళ్ళే కొంతబాగంపై నాట్కో కంపెనీ ప్రారంభించారని, దీంతో అదే గ్రామానికి చెందిన పాండురంగారెడ్డి అనే వ్యక్తి సంబంధిత అధికారులకు పిర్యాదులు చేశారు. అధికారుల నుంచి ఎలాంటి స్పందనా రాకపోవడంతో హైకోర్టులో పిటిషన్ నంబర్ 10641 అఫ్ 2025 రిట్ పిటిషన్ వేశారు. పిటిషన్ స్వీకరించిన జస్టిస్ సివి.భాస్కర్ రెడ్డి, ధర్మాసనం ఇరిగేషన్ రెవెన్యూ అధికారులకు కోల్ బాయికుంట కబ్జాపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశిం చడంతో ఇరిగేషన్ రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టారు. కోల్ బాయికుంట చెరువు కబ్జాకు గురైంది వాస్తవమేనని కోర్టుకు నివేదిక సమర్పించారు. దీంతో కోర్టు, గతంలో చెరువుకుంట ఎలా ఉండేదో అలా ఉండాలని, ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. కానీ ఇప్పటివరకు అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

### వెదజల్లుతున్న కాలుష్యం

న్యాయస్థానం తీర్పును అమలు చేయడంలో అలసత్వం వల్ల ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమల నుండి వెలువడుతున్న కాలుష్యం, దుమ్ముదూలి వల్ల ప్రజల తీవ్ర రోగాల బారిన పడుతున్నారు. కాలుష్యం వల్ల పంటలు పండకపోవడం, పశు వులు మృతిచెందడం, శ్వాసకోస చర్మ వ్యాధులు సంభవిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలుష్యకారక పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# ప్రియుడితో భర్తను హత్య చేయించిన భార్య

- ప్రమాదంలో చనిపోయినట్లు చిత్రీకరించే ప్రయత్నం
- ఇంట్లోకి భర్త శవాన్ని తీసుకురావడానికి నిరాకరించిన భార్య
- చౌడపూర్‌లో భార్యను అనుమానించిన గ్రామస్తులు
- ఆడబిడ్డలు నిలదీయడంతో బయటపడిన హత్యనిజం
- ప్రియుడి ఇంటి ముందు శవంతో బైఠాయించిన బంధువులు



మెయిన్‌పేజీ

# అనుమతులు లేకుండా మట్టి దందా

- నమిశ్రీ అక్రమాలను అడ్డుకోవాలి
- మైనింగ్ అధికారుల తీరుపై మండిపాటు
- అధికారులు కుమ్మక్కై మట్టి మాఫియాకు సహకరిస్తున్నారు
- తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం
- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి

మెయిన్‌పేజీ





# అభివృద్ధి బాటకు ఓటు వేయండి

- కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలి
- ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆనంద్ అన్నని గెలిపిద్దాం
- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

దోమ పేజీ

# డివిజన్ల విభజన అస్తవ్యస్తం..

## గ్రేటర్ కమిషనర్‌కు నవతారెడ్డి ఫిర్యాదు

- అశాస్త్రీయ విభజనపై ఆగ్రహం
- స్థానిక ప్రాంతాల్లో హద్దుల గందరగోళం
- మురికికాలువలు, రోడ్లు లేకున్నా హద్దులుగా చూపడం
- కాలనీల చీలిక.. జనాభా అసమానతలు
- అధికార పార్టీకి అనుకూలంగా అధికారులు



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 15 (జనంసాక్షి) :**
నగర పరిధిలో చేపట్టిన డివిజన్ల విభజన పూర్తి అస్తవ్యస్తంగా, అశాస్త్రీయంగా మారిందని చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి ఆరోపించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ నేతలతో కలిసి సోమవారం ఆమె జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయానికి వెళ్లి గ్రేటర్ కమిషనర్ కర్ణన్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం

లోపలి పేజీలో



# వంచనగిరి పులిబిడ్డ గిరిగిస్తే గురి తప్పదు



**గీసుకొండ (జనంసాక్షి) :** మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు స్థానిక సర్పంచ్ ఎలక్షన్ల సందర్భంగా తన మాటను నిలబెట్టుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఇచ్చిన మాట ప్రకారం తన సొంత మండలం గీసుగొండలో సత్తా చాటారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులను, వార్డ్ మెంబర్లను అభినందించి సన్మానించారు.

# 290వ అన్నదానం విజయవంతం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలో వివిధ ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌ల మీద ఆకలితో ఉన్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతుల వారిని గుర్తించి 290వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని తదితరులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపల్లిలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి విజయం



**కోహీర్ (జనంసాక్షి) :** రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ భారీస్థాయిలో విజయాలను నమోదు చేసుకుంది. వార్ వన్ సైడే అన్నట్లుగా ఈ ఎలక్షన్లు సాగుతున్నాయి. మెజార్టీ స్థానాల్లో హస్తం పార్టీ వైపే ప్రజలు మొగ్గుచూపుతున్నారు. అదే నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలోనూ కాంగ్రెస్ విజయ దుందుభి మోగించింది. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి బేగరి నర్సమ్మ సర్పంచ్ గా ఎన్నికైంది. బీఆర్ఎస్ బలపరిచిన తన సమీప ప్రత్యర్థిపై 193 ఓట్లతో నర్సమ్మ విజయం సాధించారు. నర్సమ్మ గెలుపుతో పోతిరెడ్డిపల్లిలో సంబురాలు చేసుకున్నారు. ఈ వేడుకల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సన్మానం



**మొయినాబాద్ (జనంసాక్షి) :** నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లను గ్రామంలోని అయ్యప్ప స్వామి సన్నిధానంలో స్వాములు ఘనంగా సన్మానించారు. ఆదివారం మొయినాబాద్ మండల పరిధిలోని అండాపూర్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మద్యపాగ కృష్ణ సర్పంచిగా, ఉప సర్పంచ్‌గా తూర్పు జితేందర్ రెడ్డి, నాలుగో వార్డ్ సభ్యుడు సామ రామ్మోహన్ రెడ్డిలు గెలుపొందారు. సోమవారం అందాపూర్‌లో గల శ్రీ మణికంఠ భక్త సమాజ్ అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు రవీందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రమేష్, చిరంజీవి గౌడ్, జగన్మోహన్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, కిట్టు, బళ్ళారి ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖకే సవాల్ విసిరిన రీసోనెన్స్ విద్యాసంస్థ

## ఆదేశాలను ఉల్లంఘించి మెగా రీసో ఫాస్ట్ టాలెంట్ టెస్ట్ ఆన్‌లైన్‌లో నిర్వాహణ

## యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదుకు ప్రజావాణిలో ఏఐవైఎఫ్ వినతి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా డిసెంబర్ 14న రీసోనెన్స్ విద్యాసంస్థ చేపట్టిన మెగా రీసో ఫాస్ట్(టాలెంట్ టెస్ట్) ను నిలుపుదల చేస్తూ హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి ఇచ్చిన ఆదేశాలను భేఖాతారు చేస్తూ ఆన్‌లైన్ ద్వారా టెస్ట్ నిర్వహించారని, విద్యాశాఖకే సవాల్ విసిరిన రీసోనెన్స్ విద్యాసంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆర్డీఓ వెంకట చారి కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం సెక్షన్ 13 ప్రకారం విద్యార్థులకు ఎటువంటి టాలెంట్, మెరిట్, స్కాలర్ షిప్ టెస్టులను విద్యా వ్యాపారంగా నిర్వహించొద్దని ఆదేశాలున్నా, కేవలం వ్యాపారమే ధ్యేయంగా కార్పొరేట్ విద్యాసంస్థలు




వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. రీసోనెన్స్ సంస్థ విద్యాశాఖ ఆదేశాలను పట్టించుకోకుండా ఇష్టారీతిన వ్యవహరించడం దుర్మార్గమన్నారు. అసలు ఇప్పటివరకు రీసోనెన్స్ పాఠశాలలే ఏర్పాటు చేయలేదని, లేని పాఠశాలలు ఉన్నట్టు చూపిస్తూ టాలెంట్ టెస్టులు నిర్వహించడం అంటే, సమాజాన్ని ప్రభుత్వాలను మోసం చేయడమేనని, అందుకే విద్యాశాఖ ఈ పరిణామాన్ని తీవ్రంగా పరిగణించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇది కేవలం ఒక్క రీసోనెన్స్ విద్యాసంస్థపై తమ పోరాటం కాదని, విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘించి ధిక్కరించే ప్రతి విద్యాసంస్థపై తాము ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. అందుకే విద్యాశాఖ ఎప్పటికప్పుడు కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలపై పర్యవేక్షణ ఉండాలని వారు విద్యాశాఖను డిమాండ్ చేశారు. తల్లిదండ్రులు మోసపూరిత ప్రకటనల పట్ల,విద్యాసంస్థల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, నేతలు అనీల్ కుమార్, కిరణ్ పాల్గొన్నారు.

# పుప్పాలగూడలో శ్రీ ఇన్ఫినిటీ కన్వెన్షన్ హాల్ ప్రారంభం



**రాజేంద్రనగర్, డిసెంబర్15 (జనంసాక్షి) :** రాజేంద్రనగర్ నియోజకవర్గం పుప్పాల గూడలో పిట్టల సత్యనారాయణ ముదిరాజ్ నిర్మించిన శ్రీ ఇన్ఫినిటీ కన్వెన్షన్ హాల్ ను రాజేంద్రనగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, క్యాతం అశోక్ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్రా మకృష్ణారెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# బీజేపీ సర్పంచి విజయంతో బుక్క వేణుగోపాల్ సన్మానం



**రాజేంద్రనగర్, డిసెంబర్15 (జనంసాక్షి) :** రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలంలోని నానాజీపూర్ గ్రామంలో జరిగిన సర్పంచి ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి మైలారం సురేఖ రాజు ని, ఉప సర్పంచి విజయ్ కుమార్ ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్కా వేణు గోపాల్ శాలువాలతో సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం వార్డు సభ్యులు సిద్ధులు, రాధికతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై డిప్యూటీ కమిషనర్‌కు వినతి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** సుభాష్‌నగర్ పేరు వద్దు.. సూరారం బలహీనవర్గాల కాలనీగా నామకరణ చేయండి. 292 డివిజన్‌కు సుభాష్ నగర్ డివిజన్ రెండుగా ఏర్పాట్లు 292 డివిజన్‌గా సుభాష్‌నగర్ లేకుండా ఏర్పడింది. కావున కొత్తగా ప్రకటించిన ఈ డివిజన్లో సూరారం 60 గజాలు 142 గజాలు రాజీవ్ గృహకల్ప, సుందర్‌నగర్, ముత్తయ్యనగర్, ఆనంద్‌నగర్, రాజ్యలక్ష్మి నగర్, వివిధ బస్తీలతో 75శాతం జనాభా 75శాతం ఓటర్లతో నిండి ఉన్నది. కావున సూరారం వీకర్ సెక్షన్ కాలనీగా పేరు పెట్టాలని కాలనీవాసులు అంగడి మల్లేష్, అనిల్, అశోక్ రెడ్డి, రాములు, రాజు మొదలగువారు డిప్యూటీ కమిషనర్‌కు వినతి అందించారు.




### సిమెంట్ కాలువ పనులు ముగించండి

సూరారం చౌరస్తాలో హెచ్ఎన్ హొటల్ ఎదురుగా నాలుగు నెలల క్రితం ప్రారంభించిన సిమెంట్ కాలువ పూర్తి కాలేదు. 75శాతం పూర్తిచేసి వదిలేయడంతో రాకపోకలకు చాలా ఇబ్బందిగా మారింది. సాయంత్రం, ఉదయం వాహనాలు వెళ్లాలంటే భయపడుతున్నారు. అందులో పడి దెబ్బలు కూడా తగిన సందర్భాలు ఉన్నాయి. కావున అది పూర్తి చేసినట్లయితే విద్యార్థులకు, ఉద్యోగులకు, పోలీసులకు కూడా పని తగ్గుతుంది. దీనివల్ల రవాణా వాహనాలు వెళ్లడానికి గంటల తరబడి ఈ చౌరస్తాలో వేట్ చేయడం వల్ల చాలా సమయం వృధా అవుతుంది. ద్విచక్ర వాహనాలు అదుపు తప్పుతున్న సందర్భాలున్నాయని అధికారులకు వివరించారు. అయితే ఈ నెలాఖరులోపు పూర్తిచేయకపోతే.. మట్టితో పూడ్చి వాహనాలు వెళ్లేలా చూస్తామని డిప్యూటీ కమిషనర్‌కు వినతి అందించారు.






# డివిజన్ల విభజన అస్తవ్యస్తం..




నగరవ్యాప్తంగా డివిజన్ల విస్తరణ విషయంలో అడ్డగోలుగా వ్యవహరిస్తోందని, అశాస్త్రీయంగా కార్యక్రమాన్ని చేపట్టడంతో నగరం మొత్తం లెక్కలేని వ్యవహారంగా మారనుందని ఆమె అన్నారు. 150 డివిజన్లను 300కు పెంచుతున్న క్రమంలో అస్తవ్యస్తంగా డివిజన్లు ఏర్పాటవుతున్నాయని వివరించారు. శేరిలింగంపల్లి పరిధిలో రికార్డుల్లో చేపట్టిన డివిజన్ల విభజన అట్టడుగుగా మారిందని, స్థానికంగా లేని మురికికాలువలను హద్దులుగా చూపడం జరిగిందని ఆమె తెలిపారు. సుప్రీంకోర్టు కేసులో ఉన్న ప్రభుత్వ భూమిలో రోడ్ లేకున్నా రోడ్ ఉన్నట్టు హద్దులు చూపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కొన్ని ప్రాంతాల్లో ఒకే కాలనీని రెండుగా చీల్చి హద్దులుగా నిర్ణయించడంతో భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలకు ఎవరు పరిష్కారం చూపుతారని ఆమె దుయ్యబట్టారు. బస్తీలన్నీ ఒక డివిజన్‌గా, కాలనీలను మరో డివిజన్‌గా విడదీయడంలో అధికారుల అంతర్గత ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. ఒక డివిజన్‌కు తక్కువ జనాభా, మరొకటికి ఎక్కువ జనాభా లెక్కలోకి తీసుకోవడం జరిగిందని చెప్పారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు అధికారులు పూర్తిగా సహకరిస్తూ వారు చెప్పినట్టు వింటుండడం ప్రజాస్వామ్య హననం కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను అంచనా వేసి సమస్యలను వివరించాలంటే కనీసం నూతన డివిజన్ల మ్యాపులు కంటికి కనిపించడం లేదని నవతారెడ్డి దుమ్మెత్తి పోశారు. అనంతరం చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు సైతం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, రోజా, అల్లావుద్దీన్, గౌస్, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటకు ఓటు వేయండి

- కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలి
- ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆనంద్ అన్నని గెలిపిద్దాం
- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**దోమ డిసెంబర్ 15 జనం సాక్షి :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దోమ మండల పరిధిలోని మోత్కూర్ చెంచు కాలనీలో ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కొత్తపేట ఆనంద్ ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన పక్కన కొడంగల్ ఎమ్మెల్యే మనకు సన్నిహితుడు కూడా మనకు ఏమి చెబితే అది ఆలోచించకుండా ఇస్తాడు. త్వరలో మనకు 150 ఇందిరమ్మ ఇల్లు కూడా ఇస్తామని తెలియజేశారు. ఆరు గ్యారంటీలతో రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలో పేదలందరికీ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. ఉచిత బస్సు, 200 యూనిట్ల కరెంట్, ఉచిత గ్యాస్ సబ్సిడీ, ఇతర పథకాలు అమలు చేశామన్నారు. మరింత అభివృద్ధి సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం గ్రామ రూపురేఖలు మారుస్తా

- మహేశ్వరం గ్రామ ప్రజలందరూ ఉంగరం గుర్తుకు ఓటేయండి
- మహేశ్వరంలో కాకి ఈశ్వర్ గెలుపు ఖాయమైంది
- మహేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాకి ఈశ్వర్ ముదిరాజ్



మహేశ్వరం,డిసెంబర్15( జనం సాక్షి):మహేశ్వరం గ్రామ ప్రజలందరూ ఒక్కసారి సర్పంచ్ గా అవకాశం ఇస్తే మహేశ్వరం గ్రామ రూపు రేఖలు మారుస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కాకి ఈశ్వర్ ముదిరాజ్ అన్నారు.సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మహేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాకి ఈశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ సబ్బండ వర్గాల సంక్షేమం,అభివృద్ధి కోసం పాటుపడుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మహేశ్వరం గ్రామంలోని ప్రతి ఇంటికి అభివృద్ధి,సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తానన్నారు. మహేశ్వరం గ్రామ ఓటర్లందరూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి కాకి ఈశ్వర్ ముదిరాజ్ ను భారీ మోజార్టీతో గెలిపించాలన్నారు.మహేశ్వరంలో కాకి ఈశ్వర్ ముదిరాజ్ గెలుపు ఖాయమైందన్నారు. మహేశ్వరం ప్రజలు ఒక్కసారి ఉంగరం అవకాశం ఇవ్వాలన్నారు. సేవకుడిలా పనిచేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డు అభ్యర్థులను భారీ మోజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లెక్చర్స్ కాలనీ కార్పొరేషన్ వార్డు నెంబర్ 47ను కొనసాగించాలి




**హయత్ నగర్, డిసెంబర్ 15 (జనం సాక్షి)** తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన కొత్త జిహెచ్ఎంసి కార్పొరేషన్ల గెజిట్ నోటిఫికేషన్ లో లెక్చర్స్ కాలనీ కార్పొరేషన్ వార్డు నెంబర్ 47 ఏర్పాటు చేశారు. లెక్చర్స్ కాలనీ కార్పొరేషన్ ను అదే పేరుతో కొనసాగించాలని కోరుతూ లెక్చరర్స్ కాలనీ నివాసితుల సంక్షేమ సంఘం తరపున అధ్యక్షులు కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, కాలనీ ప్రధాన కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణయ్యలు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లెక్చరర్స్ కాలనీ అతిపెద్ద కాలనీగా ఉండడమే గాక ఎన్ హెచ్ 65కు ప్రక్కన ఉండటం వలన అందరికీ అందుబాటులో ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కాలనీకి సమీపంలో అనేక విద్యా సంస్థలు, కోర్టు, హాస్పిటల్స్, బస్ డిపో, బస్టాండ్ కు అతి సమీపంగా ఉన్నదని వారు పేర్కొన్నారు. లెక్చర్స్ కాలనీ కార్పొరేషన్ ను కొనసాగించాలని వారు కోరారు.

# సర్దార్ పటేల్ నగర్‌లో చరిత్రాత్మక ఘట్టం

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 75వ వర్ధంతి సందర్భంగా నూతన విగ్రహ ఆవిష్కరణ



**కూకట్ పల్లి, డిసెంబర్ 15(జనంసాక్షి):** సర్దార్ పటేల్ నగర్‌లో భారతదేశ ఐక్యతకు ప్రాణం పోసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 75వ వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులర్పించారు. కాలనీ ప్రెసిడెంట్ జీడిగంటి కార్తీక్, కమిటీ సభ్యుల సమన్వయంతో సర్దార్ పటేల్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోడిచర్ల మహేందర్ శ్రవణ్ కుమార్, తూము శైలేష్, రాచలమల్ల శేఖర్ గౌడ్, సునీల్ యాదవ్ పాల్గొని పటేల్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అతిథులు మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం సర్దార్ పటేల్ చేసిన త్యాగాలు, కఠిన నిర్ణయాలు భారత చరిత్రలో సువర్ణాధ్యాయమని పేర్కొన్నారు. దేశభక్తి, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పాలన వంటి విలువలు నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగా, సర్దార్ పటేల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ వేడుక సర్దార్ పటేల్ నగర్‌లో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచింది.

## దుర్గం చెరువులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప సర్పంచ్‌గా షారియాబి

**మోమిన్ పేట డిసెంబర్ 15 ( జనం సాక్షి) :** మోమిన్ పేట మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో కాంగ్రెస్ తరపున బలపర్చిన అభ్యర్థి షరియాబిని ఎన్నుకున్నట్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌండ్ల సత్యనారాయణ గౌడ్ తెలిపారు సోమవారం శాసనసభ పార్టీ గడ్డం ప్రసాద్ కుమార్ దుర్గం చెరువు గమ ఉప సర్పంచ్ గా ఎన్నికైన షరియాబి ని సన్మానం చేశారు ఇష్టం తెలుపంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా కలిసికట్టుగా పనిచేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఖాదీ బోర్డు గన్ లేఔట్‌లో పర్యటించిన కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, డిసెంబర్ 15 (జనం సాక్షి) :** హయత్‌నగర్ డివిజన్ లోని ఖాదీ బోర్డు గన్ లేఔట్‌లో కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పర్యటించి, కాలనీలో ఉన్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ కాలనీలో భూగర్భ డ్రైనేజ్ పైప్‌లైన్ సదుపాయం లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, విద్యుత్ దీపాల కొరత ఉందని కార్పొరేటర్ కి వారు వివరించారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ వెంటనే కాలనీలో అవసరమైన చోట్ల విద్యుత్ దీపాల ఏర్పాటు కోసం తగిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. సంబంధిత అధికారులతో సమీక్షించి, వీలైనంత త్వరగా భూగర్భ డ్రైనేజ్ పైప్‌లైన్ సదుపాయం కల్పించే దిశగా చర్యలు చేపడతామని వారు కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షురాలు సునీత, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పరమేష్ గౌడ్, జిల్లాల సుధాకర్ రెడ్డి, రాము, నవీన్, మహేష్, నరేందర్ రెడ్డి, హయత్ నగర్ బీజేవైఎం అధ్యక్షులు అఖిలేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయమైంది
- గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి



**మహేశ్వరం, డిసెంబర్ 15 (జనం సాక్షి):** మహేశ్వరం మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి అన్నారు.సోమవారం మహేశ్వరం మండలంలోని కోళ్ల పడకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చెపంగి ప్రవీణ్ కు,తూప్రఖుర్దు సర్పంచ్ అభ్యర్థి గొల్లూరి రాజు కు ,పెద్దమ్మ తండా సర్పంచ్ అభ్యర్థి పత్యా నాయక్ కు,మాణిక్యమ్మ గూడ సర్పంచ్ అభ్యర్థి రమ్య ప్రదీప్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తామన్నారు.మహేశ్వరం మండలంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదిగిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.మహేశ్వరం మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మోజార్టీ తో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# సైన్స్ ఫెయిర్‌తో విద్యార్థులల్లో దాగి ఉన్న సృజనాత్మకత తెలుస్తుంది

### జిల్లా విద్యాధికారి సుసీంధర్ రావు

### భాష్యం స్కూల్లో జిల్లా సైన్స్ ఫెయిర్

**మహేశ్వరం,డిసెంబర్15(జనంసాక్షి) :** సైన్స్ ఫెయిర్ కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత,నైపుణ్యాలు బయటికి వస్తాయని జిల్లా విద్యాధికారి సుసీంధర్ రావు అన్నారు.సోమవారం మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలోని భాష్యం స్కూల్లో జిల్లా సైన్స్ ఫెయిర్ నిర్వహించారు.సైన్స్ ఫెయిర్ లో 300 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులు తయారు చేసిన సైన్స్ మోడల్స్ ప్రదర్శనలు ఆసక్తికరంగా ఉన్నాయి.ఎనిమిది అంశాలలో నిర్వహించిన పోటీలల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరక్టర్ పూర్ణచందర్ రావు,క్వాలిటీ కో ఆర్డినేటర్ జయచందర్ రెడ్డి,జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసరావు,సీఎంవో వెంకటేష్,ఎంఈవోలు కస్నా నాయక్, కృష్ణయ్య, పలువురు ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మున్నూరుకాపు అధ్యక్షుడు పురుషోత్తంను సన్మానించిన జిల్లా నాయకులు



**శామీర్ పేట్, డిసెంబర్ 15 ( జనం సాక్షి) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వేల్పుల శ్రీనివాస్ పటేల్ ప్రధాన కార్య దర్శి చాట్లపల్లి నర్సింగరావు పటేల్ సోమవారం రోజు రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తంరావు పటేల్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. వారు వీలైనంత తొందరగా ప్రతి నియోజకవర్గం లోని వివిధ మండలాల మున్సిపాలిటీల కార్పొ రేషన్ల నుండి మున్నూరు కాపు పెద్దలను కలిసి పూర్తిస్థాయి కార్యవర్గ సభ్యులను ఎంపిక చేసి లిస్ట్ పంపియవలసిందిగా రాష్ట్ర అధ్యక్షులు దిశానిర్దే శించేశారు. తదుపరి పరిశీలన చేసి పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ప్రకటించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షులు తోట నరేష్ పటేల్,జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పలువుల రాజు పటేల్,ఘట్కేసర్ మండల అధ్యక్షులు కాటికం లక్ష్మణ్ పటేల్,మౌలాలి హౌసింగ్ బోర్డ్ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ పటేల్, నాచారం సంఘం పెద్దలు ఆకుల మల్లేష్ పటేల్, తదితర మున్నూరు కాపు కుల బాంధవులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ డిసెంబర్ 15 (జనంసాక్షి) :** ఉప్పల్ చర్చి పాస్టర్స్ అసోసియేషన్ అద్వర్యం లో జరుగుతున్న క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమం లో చైర్మెన్ గోనె పిలిప్స్ ,అధ్యక్షులు అశోక్ రాతి,అగ్రిఫ ,సల్లా ప్రభాకర్ రెడ్డి,వసంత్ కుమార్,జెసిడిపల్లి యోహాన్,డెన్డు జాకబ్,టి చంద్రపాల్,టెంజోనియా,టీ రోకేష్ ,దేవదాస్,డేవిడ్ సన్ ,రాజు,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా డిసి జగన్‌పై సర్వత్రా నిరసన

**నియంతలా వ్యవహరిస్తున్న సదరు అధికారి**
**సర్కిల్ కార్యాలయంలో తీవ్ర ఉద్రిక్తత**
**ఏసిపి, సిఐల జోక్యంతో దిగివచ్చిన డీసీ**



**కాప్రా, డిసెంబర్ 15 (జనంసాక్షి) :** కాప్రా సర్కిల్ డిసి జగన్‌పై సర్వత్ర నిరసన వ్యక్తమవుతుంది. ఆయన నియంతలా వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. జిహెచ్ఎంసి డివిజన్ల పునర్విభజనలో భాగంగా సోమవారం ఆందోళనకారులతో సర్కిల్ కార్యాలయంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. డివిజన్ 16కు కుషాయిగూడ పేరు పెట్టాలని కోరుతూ కుషాయిగూడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అదే విధంగా జమ్మిగడ్డ ను ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరుతూ జమ్మిగడ్డ కాలనీల వాసులు మరొక ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ రెండు డిమాండ్ల సాధన కోసం సోమవారం దాదాపు 300 మంది సర్కిల్ కార్యాలయాన్ని ముట్టడించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉండడంతో డిసి చాంబర్ లోనే ఉన్నారు. కిందికి వచ్చి ఆందోళనకారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించాలని కోరడంతో ఆయన కిందికి రావడానికి నిరాకరించారు. డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించిన అనంతరం వినతి పత్రం సమర్పించడానికి సిద్ధమయ్యారు. దీంతో ఇద్దరు, ముగ్గురు వచ్చి వినతిపత్రం సమర్పించాలని సూచించారు. ఇందుకు ఆందోళనకారులు ఏకీభవించలేదు. ఇరుకైన గదిలో ప్రజావాణి కార్యక్రమంలో నిర్వహిస్తున్న డీసీని గతంలోనే సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని పలువురు సూచించినప్పటికీ లాభం లేకుండా పోయింది. దీంతో సమస్యలు చెప్పుకునేందుకు వస్తున్న వందలాది మందికి ఇబ్బందిగా తయారైంది. దీంతో ఆందోళనకారులు డీసీ కిందికి వచ్చి వినతిపత్రం స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఇందుకు డిసి నిరాకరించడంతో ఆందోళనకారులు డీసీకి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. దీంతో సర్కిల్ కార్యాలయంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి, సిఐ భాస్కర్ రెడ్డి జోక్యం చేసుకొని డీసీని కిందికి పిలిపించారు. డిసి ఇరు వర్గాల వాదనలు విని, వినతి పత్రాలు స్వీకరించడంతో ఆందోళన సద్దుమణిగింది. ఈ సందర్భంగా ఆందోళనకారులు డీసికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.



# అన్నివర్గాల సంక్షేమమే నా ప్రథమ లక్ష్యం

### కాంగ్రెస్ సర్కార్ తోనే గ్రామ సమగ్ర అభివృద్ధి
### కత్తెర గుర్తుకు ఓటేయండి.. సేవకురాలుగా పనిచేస్తాను
### తుమ్మలూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి గోడుకొండ్ల మంగ పర్వతాలు



**మహేశ్వరం, డిసెంబర్15 (జనంసాక్షి) :** తుమ్మలూరు గ్రామంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమమే తన ప్రథమ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గోడుకొండ్ల మంగ పర్వతాలు అన్నారు. సోమవారం తుమ్మలూరు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి గోడుకొండ్ల మంగ పర్వతాలు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతోనే తుమ్మలూరు గ్రామ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందేలా కృషి చేస్తానన్నారు.తుమ్మలూరు గ్రామ ప్రజలందరూ ఒక్కసారి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.తుమ్మలూరు గ్రామ ప్రజల సేవకురాలుగా పనిచేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 10 వార్డు అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మద్ది సురేఖ కరుణాకర్ రెడ్డి,గంట నర్సిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆమనగంటి ప్రశాంత్ రెడ్డి,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చందానగర్ సర్కిల్ పరిధిలో ఆస్తి పన్నును మెరుగైన స్థాయిలో వసూలు చేయండి

### డిసి శశిరేఖ




**శేరిలింగంపల్లి, డిసెంబర్ 15 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో బిల్ కలెక్టర్లు, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు సమన్వయంతో ముందుకు సాగి మెరుగైన ఆస్తి పన్నును వసూలు చేయాలని చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ డి. శశిరేఖ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆమె సంబంధిత అధికారులతో కలిసి సర్కిల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చందానగర్ సర్కిల్ పరిధిలో ఆస్తిపన్ను వసూలులో కొంత వెనుకబాటుతనం ఉందని, అధికారులు ఈ విషయంలో ఒక పక్కా ప్రణాళిక, సమన్వయంతో ముందుకు సాగి సకాలంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే దిశగా తనవంతు సహకారాన్ని అందిస్తూ అధికారులతో మమేకమవుతానని డిసి వివరించారు. ప్రధానంగా ఓవైపు ఆస్తి పన్ను వసూలుపై ప్రత్యేక దృష్టిని సారిస్తూనే మరోవైపు వాణిజ్య లైసెన్సుల రుసుము, టీజీఎస్పీడీసీఎల్ విభాగం పెండింగ్ పిల్లలు, జిఐఎస్ వినియోగ మార్పు, ఇప్పటివరకు జిఐఎస్ అంచనా వేయబడని వాటి విషయంలో సవరణ, మీసేవ యొక్క దరఖాస్తుల సమీక్ష, సర్కిల్ పరిధిలో ఐజిఆర్ఎస్ డోర్ నెంబర్ అందజేత, ఇన్నూజన్ పై ప్రత్యేక చర్చను నిర్వహించి మొత్తంగా ఒక అంచనాకు రావడం జరిగిందని ఉప కమిషనర్ శశిరేఖ తెలియజేశారు. సమీక్ష సమావేశంలో రెవెన్యూ విభాగం ఏఎంసీ, టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేను నాయకుడిని కాదు..
# మీ సేవకుడిని మాత్రమే

- గ్రామంలో ఉన్న సమస్యలన్నీ తీర్చి దిద్దనమే నా లక్ష్యం అంటున్న నూతనంగా ఎన్నికైనసర్పంచ్ మాధోళ్ళ మల్లికార్జున్..!!



**శంకర్పల్లి,డిసెంబర్ 15 (జనంసాక్షి) :** శంకర్పల్లి మండల పరిధిలోని చెందిప్ప గ్రామంలోనిలువెత్త నిలిచి ఉన్నటువంటి మరకత మనకిశ్వర స్వాముల వారి ఆశీస్సులతో నన్ను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించినటువంటి గ్రామ ప్రజలకు సేవకుడిగా ఉంటానంటున్న నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మాదొల్ల మల్లికార్జున ఆయన సోమవారం మాట్లాడుతూ.. గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అన్నారు.

గ్రామంలో గ్రామంలోని ఉన్నటువంటి సమస్యలు వీధిలైట్లు,డ్రైనేజీ, సిసి రోడ్లు,మంచినీటి సమస్య, పాఠశాల, భవనాలు, యువకులకు ఆటల ప్రాంగణాలు నిర్వహించాలి.గత రెండు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విద్యార్థులకు ఆటలు ఆడుకోవడానికి క్రీడల ప్రాంగణాలు ఎక్కడ.గతంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ నీ తుంగలో తొక్కారు.గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు నిర్వహించిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ఎస్ చేసిన కార్యక్రమాలే ప్రజలకు అందుబాటులో ఉన్నవి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నసందర్భంగా ఎక్కడి గొంగడి అక్కడే అన్నట్టు ఏ ఒక్క పని చేశాము అని కాంగ్రెస్ పార్టీధైర్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారులుచెప్పాలని అన్నారు. పేరుకే పెద్దపీట అనిఅధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీని విమర్శించారు. అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను చెయ్యడానికి చేత కాక ఇప్పుడు అప్పుడు అని రోజులు పొడిగిస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ నీ తుంగలో తొక్కాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజల అవసరాలకు అనేక పథకాలను ప్రవేశపెట్టిన పార్టీ టిఆర్ఎస్ అని అన్నారు. పేద ప్రజలకు నిమిత్తమైన అవసరాలకు అనేక పథకాలను ఆవిష్కరించిన నాయకుడే కెసిఆర్. ప్రవేశపెట్టిన పథకాలు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, దళిత బంధు, క్రీడా ప్రాంగణము, స్మశాన వాటికలు, మిషన్ భగీరథి, క్రీడా ప్రాంగణాలు, రైతు వేదిక లు అనేక కార్యక్రమాలు నిర్వహించిన ఘనత కెసిఆర్ ది అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గరుస్తున్న సందర్భంగా. ప్రజలకు అవసరమైన పథకా లు ఏమిటో నిరూపించాలని ఆయన అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని శంకర్పల్లి మండల చెందిప్ప గ్రామంలో గత 100 సంవత్సరాల క్రితం మరకత మణికేశ్వర స్వాముల వారి ఆలయాన్ని నిర్మించారు. కానీ ఆలయానికి కావలసిన సదుపాయాలు దేవాదాయ శాఖ నుంచి ఎలాంటి పథకాలు ఇప్పటి వరకు రాలేదన్నారు. ప్రతిరోజు వందలాదిమంది హాజరై మొక్కలు తెచ్చుకుంటున్నారు. గతంలో ఎంతమంది గ్రామానికి సర్పంచులు నిమిత్తం అయినారు కానీ ఏ ఒక్క సర్పంచ్ గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న తపన ప్రజలకు కనపడలేదు కాబట్టి ఇప్పుడు స్థానికంగా సర్పంచి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గ్రామంలోని సమస్యలు పూర్తిగా చేస్తానని గ్రామస్తులకు హామీ ఆమె ఇచ్చారు. మాదొల్ల మల్లికార్జున్ గ్రామం లోని మొట్టమొదటిగా నిర్వహిస్తున్న పథకం పేరు విద్య వైద్య ఈ రెండు పథకాలు నిర్వహించినట్లయితే ప్రతి గ్రామంలో ఉన్న ప్రజలందరికీ అవసరమన్నారు. కాబట్టి చెందిప్ప గ్రామంలో మొట్ట మొదటిగా నేను చేస్తున్న కార్యక్రమం విద్య వైద్య కార్యక్రమానికి కావలసిన సదుపాయాలన్నీ ప్రభుత్వం చే వచ్చే విధంగా కృషి చేసే విధంగా ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. వాటి తోపాటు గ్రామాన్ని 100% అభివృద్ధి అయ్యేవిధంగా పని చేస్తానని ఆయన అన్నారు.

## ఓ మానవ గమ్యం

చేరుకుంటానని ఆశలో ఉండకు.
గమ్యమనే ఆశే లేకుండా పోతుంది.
అదేగమ్యం కోసం కష్ట పడితే గమ్యమే
నిన్ను ఇష్టపడుతుంది.
నీవు ఏమి తెలియని ఎర్రివాడవనుకో.
అప్పుడే అన్ని తెలుకోవాలను కుంటావు.
అన్ని తెలుసు అని మురిసిపోతే
తెలియక సతమతమవుతావు.
అందరిలా ఉండాలనుకోవడం అమాయకత్వం.
దీనిలో ఏముంది నీ జీవిత ప్రత్యేకం.
అందరకి ఆదర్శంగా ఉండడం మహాత్వం
దీంతో అవుతుంది నీ జన్మ సార్థకం.
ఓ మనవా ! మానవా నీ పిరికితనం
ఇక మ్మారి నీలో నింపుకో ధైర్యత్వం.
ధైర్వత్వానికి జోడించు సహాయగుణం .
దీంతో అవుతుంది నీ జీవనం సుఖమయం.
నిన్ను కాదన్న వారిని ఆశ్రయించకు.
ఆశ్రయించి అందర ముందు చులకనైపోకు.
కాని నిన్ను నమ్మిన వారిని మర్చిపోకు.
అలాంటి వారిని జీవితంలో వదులుకోకు.
మనిషి జీవితం
శాశ్వతం కాదు.
జీవితంలో సాధించిన
మంచే శాశ్వతం.
మానవ మన జీవితం
కరగపోయే మంచు.
అందుకే ఉన్న దాంట్లో
నలుగురికి పంచు.



**నీంటి శివ రాకేష్**
10వ తరగతి



మండల పరిధిలోని సూర్యనాయక్ తండాలో తాగునీటి సమస్య ఏర్పడీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.విషయం తెలుసుకున్న నూతన సర్పంచి హిర్యా నాయక్ సోమవారం సింగల్ ఫేస్ మోటర్‌కు మరమ్మత్తులు చేయించి త్రాగునీటి బోరు ద్వారా నీరు పంపిణీ చేయించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వాతి,వార్డు సభ్యులు మాణిక్య నాయక్, తండా యువకులు వినోద్, లోక్యా నాయక్, రమేష్, దశరథ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.
బొంరాస్ పేట, (జనం సాక్షి):



## సుభాన్ పూర్ గ్రామస్తులు రాఘవేందర్‌కు పట్టం కట్టాలి

- ఉంగరం గుర్తుకు ఓటేయండి సుభాన్ పూర్ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోండి
- జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు ఆచారి

**మహేశ్వరం,డిసెంబర్15(జనంసాక్షి):** సుభాన్‌పూర్ గ్రామ ప్రజలందరూ ఒక్కసారి బీజేపీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కావలి రాఘవేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు ఆచారి, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు.సోమవారం సుభాన్ పూర్ గ్రామంలో బీజేపీ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కావాలి రాఘవేందర్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ...సుభాన్ పూర్ గ్రామ ప్రజలు ఒక్కసారి యువ నాయకుడు కావాలి రాఘవేందర్ కు అండగా ఉండాలన్నారు.గ్రామాలలో వైకుంఠధామం,నర్సరీలు, పల్లె ప్రకృతి వనం,ఉపాధి హామీ పనులు,సీసీ రోడ్డు, విద్యుత్ దీపాలు,గ్రామంలో మౌలిక సదుపాయాలు కోసం కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందన్నారు.కాంగ్రెస్,బీఆర్ఎస్ ప్రభుత్వాల హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందలేదన్నారు.సుభాన్ పూర్ లో కావాలి రాఘవేందర్ ఉంగరం గుర్తు గెలుపు ఖాయమైందన్నారు.సుభాన్ పూర్ గ్రామ ఓటర్లందరూ ఒక్కసారి ఉంగరం గుర్తుకు,బీజేపీ బలపరిచిన వార్డు అభ్యర్థులకు ఓటు వేసి భారీ మోజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు యాదిష్ పలువురు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలి

### తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



**తాండూరు డిసెంబర్ 15(జనంసాక్షి) :** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారంతాండూర్ మండలం గౌతపూర్ మాజీ ఎంపీపీ రాజప్ప గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడిపూజా కార్యక్రమం లో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప దీవెనలు నియోజకవర్గ ప్రజలపై నిరంతరం ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో భగవంతుని కొలవాలని వెల్లడించారు. నియమ నిష్టలతో అయ్యప్ప స్వామిని కలిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని తెలిపారు. అనంతరం స్వాములు పట్నం మహేందర్ రెడ్డిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈ పూజ కార్యక్రమం లో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు,గడ్డలి రవీందర్, మాజీ సర్పంచ్ కేశవ్ రావు, గౌడి వెంకటేశం, బీదర్ రాజశేఖర్,రాజు, బిర్కెట్ రఘు, భగవాన్, అగ్గనుర్ సంకేత్, మరియు తదితరులు పాల్గొన్నారు.




## బతుకు బండి చిత్రం జగన్నాథ రథ చక్రం

### తెలంగాణ పల్లెల్లో కనుమరుగైన బండి చక్రాలు

ఈనాటికి సైతం బతుకు బండిని లాగించేందుకు ఈ బండి చక్రాలు ప్రచారాస్త్రంగా మారాయి. చక్రమని చిన్నచూపు చూస్తే.. అవి జగన్నాథ రథచక్రాలై మన మనగడే లేకుండా చేస్తాయి. పల్లెల్లో మళ్ళీ బండి చక్రాలు పరుగులు పెట్టాలని గ్రామీణ పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఓ హోటల్ నిర్వాహకులు ఇలా ప్రచారం కొరకై ఏర్పాటు చేసిన చిత్రం మీ ముందుకు..

- మిద్దెల సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి)